06ATP27_06ATP27.qxd 04-03-2026 PM 10:36 Page 1



## వక్కలిగ నియోజకవర్గ సంఘం అధ్యక్షునికి పోటీ తీవ్రం

**అగళి, మార్చి 4 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలో కుంచిటిగ వక్కలిగ సంఘం అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొంది. అగళి మండలంలో పార్టీలకు అతీతంగా ఆరు మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అగళి మండలానికి అధ్యక్ష పదవి అవసరమని పార్టీలకు అతీతంగా అధ్యక్షునికి సహకరిస్తామని కుల బాంధవులు తెలిపారు. ఇరిగేపల్లి శ్రీనివాస్‌మూర్తి అగళి మండలం నుంచి వక్కలిగ సంఘం అధ్యక్షుని రేసులో ఉన్నారు. నివాసమూర్తి తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పన్న సంఘం అభివృద్ధికి కృషి చేశారని, దొక్కలపల్లి రుద్రప్ప (రిటైర్డ్ టీచర్)మాజీ మంత్రి నరసయ్య గౌడ్, బసవేగౌడ్, వీఎం నారాయణరెడ్డి, బూతేగౌడ్, వీరేగౌడ్ అందరూ వక్కలిగ సంఘం అభివృద్ధికి గత 30 ఏళ్లుగా కృషి చేశారని, వీరి కాలంలోనే వక్కలిగ సంక్షేమం కోసం రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. సంఘం అభివృద్ధికి శ్రీనివాస్‌మూర్తి తండ్రి కష్టపడ్డారు. ఐదు మండలాల్లో శ్రీనివాసమూర్తికి మంచి గుర్తింపు ఉంది. డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అగళి మండలం నుంచి అధ్యక్షునిగా శ్రీనివాస్‌మూర్తి పోటీలో ఉండగా అదే విధంగా హల్కూరు కాంతరాజు, విశ్వనాథ్, అనంతరాజు, గణేష్, నాగరాజు తదితరులు వక్కలిగ సంఘం అధ్యక్షుని కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఇందులో శ్రీనివాస్‌మూర్తికి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

## రైలులో చోరీ

### చంటి పాపకు పాలు ఇచ్చే సమయంలో మహిళా మెడ నుంచి బంగారు నగలు లాకెళ్లిన దొంగ..

**గుంతకల్ రైల్వే మార్చి 04: ప్రభాత వార్త**



గుంతకల్ రైల్వే డివిజన్ లో పలు రైలను మల్లప్ప గేటు దగ్గర రైల్వే అధికారులు ఆపుతున్న సమాచారం పసిగట్టిన చోరీదారుడు మహిళ మెడలోని బంగారు గొలుసును చోరీ చేసి ఫరారి అయ్యాడు. వివరాల్లోకెళ్తే గుంతకల్ డివిజన్ సమీపంలో 12976 జైపూర్ నుండి మైసూర్ కి వెళ్ళు రైలు లో మంచిర్యాల నుండి బెంగళూరుకు ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు సౌందర్య తన భర్త జీవన్ మరియు తన తల్లి రాజమ్మలతో కలిసి మంచిర్యాల నుండి బెంగళూరుకు వెళుతున్న సమయంలో గుంతకల్లు రైల్వే స్టేషన్ కు పది నిమిషాల ముందు ఉన్న మల్లప్ప గేటు దగ్గర తెల్లవారుజామున తన చంటి బిడ్డకు పాలు ఇచ్చే సమయంలో చోరీదారుడు డోర్ పక్కనే ఆ మహిళ ఉండడంతో గమనించిన ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసును ఆమె మెడలో నుంచి లాగే సమయంలో తెగిపోవడంతో అతని చేతికి దాదాపు ఒకటిన్నర తులాల పైగా మిగతా కొంత భాగం ఆమె దగ్గర పడి పడిపోయినట్లు బాధితులు తెలిపారు. చోరీ దారుడు బంగారు నగలను చోరీ చేసి రైలు దిగి పారిపోతుండగా తన భర్త రైలు నుంచి క్రిందకి దిగి బంగారు దొంగలించిన దొంగను వెంటాడిన ఫలితం లేకపోవడంతో గుంతకల్ రైల్వే పోలీసు వారికి సమాచారం ఇచ్చినట్లు సమాచారం. మరో రైలులో గుంటూరు నుంచి కాచిగూడ వెళుతున్న మరో రైలు లో సురేఖ అనే మహిళ మెడలో నుంచి కర్నూలు రైల్వే స్టేషన్ కు సమీపంలో ఉన్న కోట్ల రైల్వే స్టేషన్ సమీపంలో రెండున్నర తులాల బంగారు గొలుసును దొంగలించినట్లు రైల్వే పోలీస్ అధికారులు తెలిపారు. రైల్వే పోలీసు వారు కేసు నమోదు చేసుకొని చోరీ చేసిన వ్యక్తిని త్వరలో పట్టుకుని వారికి న్యాయం చేస్తామని తెలిపారు.

## అనుమతులు లేని చోట బాణాసంచారాలు ఉంచరాదు

**సోమందేపల్లి మార్చి 4 ప్రభాతవార్త**



బాణాసంచారాల లైసెన్స్ దారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

మండలంలోని వాన సంచారాల అనుమతి పొందిన లైసెన్దారులు ఎవరైతే పోయిన సంవత్సరము బాణాసంచా అంగడి పెట్టుకొని అమ్మారో వారందరినీ స్థానిక ఎస్సై రమేష్ బాబు పిలిపించి వారికి ఒక నోటీస్ ఇచ్చి 2025 వ సంవత్సరములో టపాసులు/ బాణాసంచా అంగడి పెట్టుటకు అనుమతులు పొంది దీపావళి పండుగకు అమ్ముకున్నారు. ప్రస్తుతము జరుగుతున్న సంఘటనలు పరిగణలోకి తీసుకొని మీకు ఒక నోటీస్ ఇస్తు. ఎవరు కూడా బాణాసంచా ఎటువంటి అనుమతులు లేకుండా మీ ఇళ్ళలో లేదా అనుమతులు లేని గోడౌన్ లలో బాణాసంచా నిలువ ఉంచరాదు. అలా ఉంచిన ఎడల ఏదైనా ప్రమాదాలుజరిగి ప్రజల ప్రాణ,ఆస్తినష్టము జరిగేఅవకాశము ఉన్నందున ఏదైనాబాణాసంచాలాంటి ప్రేలుడు పధార్ధాలుఉంటే వెంటనే అనుమతులు ఉన్న గోడౌన్ లలో ఉంచుకోవాలి. అలా కాదని మేము రైడ్ చేసి పట్టుబడిన చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని హెచ్చరించారు.

## గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణ కోసం చొరవ తీసుకోండి -ఎంపీడీవో రామారావు

**అమరాపురం మార్చి 4 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామాల్లోని తాగునీటి ఎద్దడి నివారణ పై ప్రత్యేక సమావేశం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం నందు ముఖ్య అతిథులుగా అమరాపురం జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, అమరాపురం మండల సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఈవోఆర్డి ప్రసాద్ తదితరుల సమక్షంలో గ్రామ కార్యదర్శులతో త్రాగునీటి ఎద్దడి నివారణ పై ప్రత్యేక సమావేశాన్ని ఎంపీడీవో కార్యాలయం లోని సమావేశ భవనం నందు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించడానికి కృషి చేయాలని ముఖ్యంగా ఎండ తీవ్రంగా ఉండడంతో భూగర్భ జలాలు ఇంటి పోయి బోర్లు నిలిచిపోయే అవకాశాలు ఉన్నందున ప్రత్యామ్నాయంగా ప్రజలకు త్రాగునీరు అందించడానికి గ్రామ పంచాయతీల పరిధిలో ట్రాక్టర్ల ద్వారా ట్యాంకర్లను సమాయత్తంచేసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో త్రాగునీటి కొరత ఏర్పడితే తక్షణం అధికారులు దృష్టికి తీసుకొని రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు ఈరన్న, యోగానంద్, ఈర కరియప్ప, రాజేష్, గౌరమ్మ, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేష్ కు సన్మానం..

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



ఎంపీడీవో సన్మానం చేస్తున్న దృశ్యం

ధర్మవరం మండల పరిషత్ అధికారిగా ఏలూరు వెంకటేష్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. విషయం తెలుసుకున్న ఉప్పనేసనపల్లి సర్పంచు బొల్లినేని ముత్యాలప్ప, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, నందా నాయక్, హరి నాయక్ తదితరులు ఎంపీడీవో కు పూలమాలలువేసి సన్మానం చేశారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పరిపాలన అధికారి అబ్దుల్ నబీ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు విద్యార్థులు ఎంపిక



విద్యార్థుల అభినందిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

**వజ్రకరూరు మార్చి 4 ప్రభాతవార్త**

ఏపీఆర్ జే సీ, ఏపీ బీఆర్ఏజి, ఏపీఎంజి పిసి, పాలిసెట్, శ్రీ సత్యసాయి కాలేజ్ లలో ఉచిత విద్య కొరకు నిర్వహించే ప్రవేశ పరీక్షల శిక్షణ కార్యక్రమానికి అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలలో వజ్రకరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సూపర్ 60 రెండవ దశ పరీక్షలలో 128 మంది విద్యార్థినిలు 13 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారున్నారు. ప్రతిభను కనబరిచి పాఠశాలకు చెందిన విద్యార్థులు సుంకేనాయక్, పవన్ కళ్యాణ్, వరుణ్,హీనాసనంలు ఎంపికయ్యారన్నారు. వీరికి ఏప్రిల్ 3 నుంచి మే 3 వరకు నెల రోజులపాటు ఉచితంగా శిక్షణ, భోజన వసతి, మెటీరియలను అందిస్తారని ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన

**రొళ్ల, మార్చి 4 (ప్రభాతవార్త)**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

మండల కేంద్రంలోని బాలాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను బుధవారం స్థానిక ఎస్సై గౌతమి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో సమావేశమై విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి అవగాహన కల్పించారు. మంచి స్పర్శ,చెడు స్పర్శ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ..విద్యార్థి దశలో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఈ సమావేశంలో బాలాజీ పాఠశాల కరస్పాండెంట్ శశి కుమార్, హెడ్మాస్టర్ శృతి,భీమానాయక్ నవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని విరమించుకోవాలి

### -రాష్ట్రపతికి వినతిపత్రంపై సంతకాలు సేకరించిన ఏపీ రైతు సంఘం



సంతకాలు సేకరిస్తున్న ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.హెచ్.రాయుడు, సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్‌నాయుడు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి

**ఉరవకొండ, ఎమార్చి 4 ప్రభాతవార్త**

దేశంలో రైతాంగానికి హానికరమైన భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై భారత్ సంతకం చేయకుండా విరమించుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.హెచ్.రాయుడు, సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ .రంగారెడ్డి కోరారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా రాష్ట్రపతికి వినతిపత్రం పంపేందుకుగాను ప్రజల నుండి బుధవారం ఉరవకొండ పట్టణంలో వారు సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా-భారత్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయరాదన్నారు. వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను మంత్రి పదవి నుండి తొలగించాలని, వరి, గోధుమ రైతులకు ఇచ్చే బోనస్ నిలిపివేయాలని ఆర్థికశాఖ కేరళ ప్రభుత్వానికి పంపిన లేఖను విరమించుకోవాలన్నారు. రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధరల అమలుకు పార్లమెంటులో మద్ధతు ధరలు గ్యారంటీ చట్టం చేయాలన్నారు. రైతాంగ వ్యతిరేక విద్యుత్ బిల్లు, విత్తన బిల్లు, వీబీ జీ రామ్‌జీ ఉపాధి చట్టం రద్దు చేయాలని, రుణ విమోచన చట్టం తీసుకొచ్చి రైతులకు రుణమాఫీ చేయాలని, 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం కారణంగా మన దేశానికి దిగుమతి అయ్యే పారిశ్రామిక, వ్యవసాయ వస్తువులపై సుంకాలు పూర్తిగా రద్దు చేస్తారని, ఏటా 9 లక్షల కోట్లు విలువైన వస్తువులు, ఆహార పదార్థాలు దిగుమతి అవుతాయన్నారు. గోధుమలు, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు, కూరగాయలు, ప్రాసెస్ అయిన ఆహార పదార్థాలు, పాల ఉత్పత్తులు ఎటువంటి సుంకాలు లేకుండా దిగుమతి అవుతాయన్నారు. దీని కారణంగా మన రైతాంగం పండించిన పంటలకు ధరలు పడిపోతాయన్నారు. గడిచిన ఏడాది పత్తిపై పను ఎత్తివేసిన ఫలితంగా మన దేశంలోని టెక్స్‌టైల్ కంపెనీలు అన్నీ విదేశాల నుండి పత్తి దిగుమతి చేసుకొని మన రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధరకన్నా 2వేల రూపాయలు తక్కువకు కొనడంతో రైతులు నష్టపోయారన్నారు. ఒప ్పందం అమలులోకి వస్తే మనదేశంలో 11 కోట్లు కుటుంబాలే, 9 కోట్ల పాడి రైతుల కుటుంబాలు దివాళ తీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దన్న, సంకన్న, నాగరాజు, భీమన్న, లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

**సోమందేపల్లి మార్చి 4 ప్రభాతవార్త**



చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న వడ్డేహనుమంత రాయుడు దృశ్యం

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీ నివాసులైన వడ్డే హనుమంత రాయుడు(48) బుధవారం ఆర్థిక సమస్యల తో ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది ఇందిరా నగర్‌లో నాగరాజు గృహములో బాడుగకు ఉంటున్న వడ్డే హనుమంతరాయుడు పట్టణంలో వివిధ హోటళ్లలో సప్లై గా పనిచేసేవాడని అతనికి భార్య కుమారుడు ఉన్నాడు కొద్ది కాలంగా కాళ్లకు గాయం కావడం చికిత్సల కోసం వివిధ ప్రాంతాల డాక్టర్లతో చికిత్సలు పొందడం గాయం మానకపోవడం ఎక్కువ మోతాదులో కాలు పుండు కావడం ఇటీవల డాక్టర్లతో చికిత్సలు నిర్వహించుకున్నారు అయితే కాలు తొలగించాలని తెలపడంతో ఇంతకుమునకు ఆర్థిక ఇబ్బందులతో చికిత్సలు కూడా సక్రమంగా నిర్వహించుకోకపోవడం ప్రస్తుతం కాలు తీసేయాలన్న భయంతో ఆర్థిక స్తోమత లేకపోవడం ఆయనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది మనస్థాపంతో తాము ఉన్న గృహం పక్కన బాత్రూంలో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఏది ఏమైనా ఇంటికి పెద్ద దిక్కు అయినా వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడంతో భార్య నాగమణి కుమారుడు దినేష్ లకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చారు కూలీ నాలి చేసుకొని జీవనం కొనసాగిస్తున్న కుటుంబం ఇలా కావడం కాలనీవాసులు దుక్యాంతపరమయ్యారు కొడుకు పదవ తరగతి చదువుతున్నడంతో ఇప్పటినుండి తమ బతుకు తమ కొడుకు చదువులకు ఇలాంటి సమస్యలు వాటిల్లతాయని భార్య కన్నీటి పర్యంతమయ్యారు ఏది ఏమైనా ను వీరి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కాలనీవాసులు పలువురు వ్యక్తపరుస్తున్నారు పోలీసులు కేసు నమోదు చేసుకుని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపించారు.

## అభిమానించే జనం మధ్య... నిమ్మల విద్యాధరణి సంబరాలు.....

### గోరంట్లలో ఘనంగా మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి జన్మదిన వేడుకలు



అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

**గోరంట్ల, మార్చి 4 ప్రభాతవార్త**

గోరంట్ల మండలంలో మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి నివాసంలో ఆమె జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భర్త నిమ్మల యువశేఖర్ తో పాటు కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా నిరుపేదలకు తోపుడు బండ్లను పంపిణీ చేసి, అభిమానులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల విద్యాధరణి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజల సేవ చేయడం తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అభిమానులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఋషభ దేవుడు, నరేష్ కుమార్,చాంద్ భాషా, జయ కుమార్ తో పాటు అభిమానులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్వితీయ ఇంటర్ పరీక్ష పేపర్ 2 298 మంది విద్యార్థులు గైర్హాజరు..

**కొత్తచెరువు మార్చి 4 ప్రభాతవార్త**

ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు గణితం పేపర్ 2 ,సివిక్స్ పేపర్ 2, మరియు ఒకేషనల్ పేపర్ 2 బుధవారం ప్రశాంతంగా జరగాయని డిఐఈఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు జిల్లా వ్యాప్తంగా 42 పరీక్ష కేంద్రాల యందు పరీక్షలు జరిగాయి. జనరల్ విద్యార్థులలో 8346 మందికి గాను 8187 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.239 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 1290 మందికి గాను 1231 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 59 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లా మొత్తం మీద 9636 మంది విద్యార్థులకు గాను 9338 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.298 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు మరియు కస్టోడియన్లు జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

## గురుచైతన్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సన్మానాలు



సన్మానిస్తున్న దృశ్యం

**గోరంట్ల మార్చి 04 ప్రభాతవార్త**

గోరంట్ల మండ ల విద్యా శాఖాధి కారులు శ్రీజాన్ రెడ్డప్ప , శ్రీ గోపాల్ లకు మండల వనరుల కేంద్రంలో గురు చైతన్య ఉపాధ్యా య సంఘం తరఫున ఘనంగా సత్కరించడం జరిగింది.గురుచైతన్య ఉపాధ్యాయ సంఘం ప్రాతినిధ్యం కొరకు మండల విద్యాశాఖ అధికారులకు సంఘ నాయకులు లెటర్ ప్యాడ్ నందు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం వానవోలు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ ఉపాధ్యాయులు ఈశ్వరమ్మను సంఘ నాయకులు సత్కరించారు. ఇదే పాఠశాల నందు బయాలజీ ఉపాధ్యాయులు ఈశ్వరమ్మ గారి చేత సంఘం యొక్క తొలి సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగింది. ఇది రాష్ట్రంలోనే తొలి సభ్యత్వ నమోదుగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇక్కడి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇదే ఆవరణంలో జిల్లా అధ్యక్షులు,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత, రాష్ట్రస్థాయిక్రికెట్ టోర్నమెంట్ విజేత అయిన నీలం అశోక్ ని వానవోలు హై స్కూల్ ఉపాధ్యాయులు సన్మానించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాధా రమణ , ప్రధాన కార్యదర్శి శేషాద్రి, ఆర్థిక కార్యదర్శి రవీంద్ర, ఉపాధ్యక్షులు నాగభూషణ ,జిల్లా కౌన్సిలర్లు నరేష్, హనుమంతు, ఏపీ సీపీఎస్ ఈఎ మండల అధ్యక్షులు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, అయ్యప్ప నాయక్, ఎంఆర్సి సిబ్బంది నూర్ అహ్మద్, నాగరాజు, రమేష్ బాబు, శంకర, వానవోలు హైస్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ,సాయినాథ్, గీత ,ఆంజనేయులు, బాలాజీ, రాజేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్, ఖోఖో క్రీడల్లో విద్యార్థుల విశేష ప్రతిభ

### -అభినందించిన హెచ్‌ఎం, ఫిజికల్ డైరెక్టర్లు



ప్రతిభ కనబర్చిన క్రీడాకారులతో హెచ్‌ఎం ఖాదర్‌బాషా, పీడీలు చందా మారుతి, పుల్లా రాఘవేంద్ర తదితరులు

**ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త**

పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఫుట్‌బాల్, ఖోఖో క్రీడల్లో విశేష ప్రతిభ కనబర్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్‌బాషా, ఫిజికల్ డైరెక్టర్లు చందా మారుతీ, పుల్లా రాఘవేంద్ర తెలిపారు. బుధవారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్‌బాల్ లీగ్ పోటీల్లో బాలికల జట్టు అద్భుతమైన ప్రతిభ కనబర్చి ఈనెల 23న జరిగిన ఫైనల్స్ రౌండ్ లీగ్ పోటీల్లో విజయం సాధించి ట్రోఫీను కైవసం చేసుకుందన్నారు. జిల్లా ఖోఖో అసోసియేషన్, హనుమాన్ ఖోఖో అసోసియేషన్ క్లబ్, ఉరవకొండ యునైటెడ్ స్పోర్ట్స్ సెంటర్ ఆధ్వర్యంలో గతనెల 26న ఉరవకొండ జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఖోఖో లీగ్ పోటీలలో బాలురు, బాలికల జట్లు రెండు మొదటి స్థానాల్లో నిలిచాయన్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత ఉరవకొండలో ఖోఖో క్రీడలో ఈస్థాయి విజయం సాధించడం విశేషమన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఖాదర్‌బాషా, ఎస్‌ఎంసీ చైర్మెన్ మల్లికార్జున విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు ఫుట్‌బాల్, ఖోఖో క్రీడల్లో రాణించడానికి కృషి చేసిన పీడీలను ప్రత్యేకంగా ప్రసంసించారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు అవగాహన.....

### కొండాపురంలో మహిళలకు అవగాహన కల్పించిన... సూపర్వైజర్ నాగరాణి

**గోరంట్ల మార్చి 4 ప్రభాతవార్త**



మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఐ సీ డీ ఎ స్ ఆధ్వర్యంలో కొండావురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మి ఆదేశానుసారం, ఐ సీ డీ ఎ స్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో గోరంట్ల మండలం లోని కొండాపురం గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించడం జరిగింది...8/03/2026న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ఇదొక్కటే ఈనెల రెండునుంచి ఈనెల20వరకు రోజుకుఒక్క థీమ్ పై మహిళలకు ,బాలికలకు ఆరోగ్యం ,సైబర్ నేరాలు,పౌష్టికాహారం, ద్వాక్రారుణాలు,ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం, మహిళల భద్రత , మహిళా హక్కులు వంటి విషయాల పై అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది..ఈ సందర్భంగా కొండాపురం అంగన్వాడి కేంద్రం లో మహిళలకు సమావేశం ఏర్పాటు చేసి ఈరోజు థీమ్ సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ సేఫ్టీ పొదుపు ,రుణాలు , కుటీర పరిశ్రమలు గురించి మహిళలతో చర్చించడం జరిగింది..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ ,ఉపాధ్యాయుడు నాగరాజు ,మహిళా కార్యదర్శి గాయత్రి , ఏఎన్ఎం రుక్మిణి, యానిమేటర్ మంజునాథ్ , అంగన్వాడి కార్యకర్త దేవసేన ,సహకారాలు సావిత్రి తల్లులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పదవ తరగతి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోండి...

**కొత్తచెరువు మార్చి 4 ప్రభాతవార్త**

10వ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కాకున్నాయి వాటికి సంబంధించిన హాల్ టికెట్లను నేటినుంచి (గురువారం) ఉదయం 11 గంటల నుంచి అధికారిక ప్లాట్ ఫారం ద్వారా విడుదల చేయడం జరుగుతుందని డీఈవో జీ కృష్ణప్ప తెలిపారు అధికారిక వెబ్సైట్ లు.. బీఎస్సీ ఏపీ యొక్క అధికారిక వెబ్సైట్ www.bse.ap.gov.in. లేదా వాట్స్ యాప్ గవర్నెన్స్ మనమిత్ర సర్వీస్ 9552300009.

## కెజిబివి పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిపి పెద్దన్న

**బెలుగుప్ప, మార్చి 4 ప్రభాతవార్త**



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపిపి పెద్దన్న

బెలుగుప్ప మండలకేంద్రంలో బుధవారం ఆకస్మాత్తుగా కెజిబివి పాఠశాలను తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు ధైర్యంగా చదివి మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం కూడా తనిఖీ చేశారు. విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరత్నాభాయి, హిందీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్మహత్య...!

**ధర్మవరం, మార్చి 4, ప్రభాతవార్త**




ఉరి వేసుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు హర్జే నాయక్ (ఫైల్ ఫోటో)

ధర్మవరంలోని నేసేపేటలో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు బుధవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని నేసేపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు హర్జేనాయక్(52) రామగిరి మండలం చిన్న కొండాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిస అయిన ఉపాధ్యాయుడు తరచూ భార్య ప్రభుత్వ ఉపాధ్యాయిని అయిన నాగలక్ష్మిబాయ్ తో గొడవపడేవాడు. ఈ విషయంపై మంగళవారం రాత్రి భార్య, భర్తలు ఇద్దరూ వాదులాడుకున్నారు. దీంతో మనస్థాపం చెందిన హర్జేనాయక్ బుధవారం ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన భార్య గట్టిగా కేకలు వేసి చుట్టుపక్కల వారిని పిలిచింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య నాగలక్ష్మిబాయ్ తో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కూతురు శిరిచందన బీ ఫారం చదువుతోంది. రెండో కూతురు నవ్యశ్రీ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ప్రస్తుతం రెండో కూతురుకి పరీక్షలు జరుగుతున్నాయి. మృతుని భార్య నాగలక్ష్మిబాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో భారీ చోరీ

### 15 కేజీల వెండి రూ 30వేలు నగదు ఎత్తుకెళ్లిన దుండగులు





ఇనుప లాకర్ ను పగలగొట్టిన దృశ్యం, హుండీ పగలగొట్టిన దృశ్యం

**కనగానపల్లి మార్చి 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బద్దలాపురం గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో భారీ చోరీ జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు బుధవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు ఆంజనేయ స్వామి దేవాలయంలోకి చొరబడి లాకర్ లో ఉన్న 15 కేజీల వెండి హుండీలో ఉన్న 30వేల రూపాయల నగదును దుండగులు ఎత్తుకెళ్ళినట్లు తెలిపారు. ఎత్తుకెళ్లిన వెండి విలువ సుమారు అరకోటి రూపాయలు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. రామగిరి సీఐ శ్రీధర్,ఎస్సై రిజ్వాన్ లు దేవాలయం వద్దకు చేరుకొని చోరీ ఘటనను పరిశీలించి క్లూస్ టీం ను పిలిపించి వేలిముద్రలను సేకరించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

## రాయలచెరువు పీహెచ్‌సీ నిర్మాణంపై దృష్టి



వైద్యాధికారులు, సిబ్బందికి సూచనలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో ఈబీ దేవి

యాడికి(తాడిపత్రి),మార్చి4,ప్రభాతవార్త

రాయలచెరువులో అర్థాంతరంగా ఆగిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణంపై దృష్టి సారిస్తామని జిల్లా ఆరోగ్య వైద్యాధికారి ఈబీ దేవి తెలిపారు. బుధవారం యాడికిలోని పీహెచ్‌సీని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఎలక్ట్రోరల్ హెల్త్ రికార్డు(ఈహెచ్‌ఆర్)లో భాగంగా రోగుల వివరాలు నమోదు చేయడంలో యాడికి పీహెచ్‌సీని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని, ఈ విధానాన్ని అంకితభావంతో సిబ్బంది సమన్వయంతో పూర్తి చేయాలని ఆమె వైద్యులకు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా అర్థాంతరంగా ఆగిపోయిన రాయలచెరువు పీహెచ్‌సీ గురించి విలేకరులు ఆమె దృష్టికి తీసుకొనిపోగా నిర్మాణ బాధ్యతలు చేపట్టిన ఆర్‌అండ్‌బీ ఎస్ఈతో ఇప్పటికే మాట్లాడామని, మరోసారి ఆయనతో సంప్రదించి నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. అనంతరం ఆమె లక్ష్మిచెన్నకేశవ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ విశిష్టత గురించి అర్చకులు హరికృష్ణ శర్మ ఆమెకు చక్కగా వివరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పరమేష్, వైద్యులు సాయి సుమంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై డీఎంఅండ్‌హెచ్‌వో ఆగ్రహం

యాడికి(తాడిపత్రి),మార్చి4,ప్రభాతవార్త



వైద్యం కోసం వచ్చి దిక్కుతోచని స్థితిలో ఉన్న వృద్ధుడు

యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వచ్చిన వృద్ధుని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిపై డీఎంఅండ్‌హెచ్‌వో బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో కుక్క కాటుకు గురై కోనుప్పలపాడుకు చెందిన రాముడు చికిత్సకోసం రాగా పీహెచ్‌సీ తలుపులు మూసివేసి ఉండటం కనిపించింది. ఎంత పిలిచినా సిబ్బంది స్పందించకపోవడంతో తన తండ్రిని కరచిన కుక్క పిచ్చిదాని వలె మరికొందరిని అదే సమయంలో కరవడంతో పిచ్చికుక్క కావచ్చనే భయంతో రాముడు కొడుకు రామమోహన్ ఆన్‌లైన్‌లో ఫోన్ నంబరు వెతికి ఫోన్ కూడా చేశాడు. ఆన్‌లైన్‌లో ఫోన్ నంబరున్న సిబ్బంది స్పందించి తనను ఇష్టారీతిన మాట్లాడటంతో పాటు ఆ సమయంలో ఫోన్ చేసినందుకు బెదిరింపు ధోరణిలో వ్యవహరించిందని రామమోహన్ వాపోయాడు. ఈ విషయాన్ని ఆసుపత్రి తనిఖీకి వచ్చిన డీఎంఅండ్‌హెచ్‌వో దృష్టికి విలేకరులు తీసుకొని పోగా ఆ సందర్భంలో విధుల్లో ఉన్న స్టాఫ్ నర్సుకు చార్జ్‌మెమో ఇవ్వండని వైద్యాధికారి పరమేష్‌ను ఆదేశించారు.

## ప్రభుత్వ మద్దతు ధరతో పప్పుశనగ కొనుగోలు



పప్పుశనగ కొనుగోలు చేస్తున్న దృశ్యం

పుట్లూరు, మార్చి 4 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలో రబీ సీజన్‌లో రైతులు పండించిన పప్పుశనగకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలకు 5875 రూపాయలుగా నిర్ణయించి ఏపి మార్క్‌ఫెడ్, ఎస్‌సిసిఎఫ్ ఆధ్వర్యంలో పుట్లూరు సొసైటీ కార్యాలయం వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు సొసైటీ ప్రెసిడెంట్ గోవర్ధన్‌రాజు పేర్కొన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద బుధవారం వ్యవసాయాధికారులు, కూటమి నాయకులతో కలసి పప్పుశనగ కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా వుంటూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ నాగిరెడ్డి, పిఏసిఎస్ సీఈఓ గోవిందు, నాయకులు చెన్నారెడ్డి, కులశేఖర్‌రెడ్డి, సత్యంరెడ్డి, బ్రహ్మయ్య, సుదర్శన్‌నాయుడు, రవికుమార్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఓబుళనాయుడు, రామచంద్రారెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అల్పాహారం ఏర్పాటు



భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసిన దృశ్యం

యాడికి, మార్చి 4 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఎద్దులు బండలాగుడు పోటీలు, గుర్రపు స్వారీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తిలకించడానికి వచ్చిన భక్తులు, రైతులకు గంగవరం రత్నం శెట్టి కుమారులు అల్పాహారం ఏర్పాటు చేశారు. దాదాపుగా వెయ్యి మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు భక్తులు తెలిపారు. లక్ష్మీచెన్నకేశవస్వామి తిరుణాలను పురస్కరించుకొని ప్రతి ఏడాది అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంలో భాగంగానే అల్పాహారము ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీధర్, జీఎస్‌టి రవితేజ, పవన్, రాజా, రూపేష్, రాజు, వెంకట్, డాక్టర్ నవీన, రాజేశ్వరి, కీర్తి, రాకేష్, తదితరులు నిర్వహించారు.

## 6న శివసాయిమందిరంలో సంకటహర చతుర్థి వేడుకలు

తాడిపత్రిటౌన్, మార్చి 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శివసాయిమందిరంలోని వరసిద్ధివినాయకస్వామి దేవాలయంలో ఈనెల



6వతేదీ శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు సంకటహర చతుర్థి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు మారుతి ప్రసాద్‌శర్మ తెలిపారు. ఇందులో భాగంగా గణపతికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కావునా భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి వరసిద్ధివినాయకస్వామి అపార కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఎరాడికెర లో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

బ్రహ్మసముద్రం మార్చి 4 ప్రభాతవార్త



పట్టాదార్ పాసు పుస్తకాల పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేలో భాగంగా రైతుల భూములను రీ సర్వే నిర్వహించి వారి భూములకు హద్దులు చూపి రైతులు భూముల సమస్యలు లేకుండా చేయాలన్న కూటమి ఉద్దేశం లో భాగంగా రీ సర్వేన నిర్వహించారు రీ సర్వే నిర్వహించిన భూములకు రైతులకు రాజముద్ర తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను బుధవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగిరెడ్డి వీఆర్వో ఇంద్రజ కూటమి నాయకులతో కలిసి రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు.

## అక్షరాంధ్ర పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ

అగళి, మార్చి 4 ప్రభాతవార్త



తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

రామనపల్లిలో జరుగుతున్న అక్షరాంధ్ర పరీక్ష కేంద్రాన్ని ఎంపిడిఓ గంగాధర్, ఎంఈఓ రాజు, ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు ఆకస్మికంగా తనికీ చేశారు. పరీక్ష ఏ విధంగా రాస్తున్నారు అన్న విషయాలను గమనించారు.

## బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా కెంచు యాదవ్

అగళి, మార్చి 4 ప్రభాతవార్త



నియామక పత్రాన్ని తీసుకుంటున్న కెంచు యాదవ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం తిరుపతి పట్టణంలో జాతీయ బిసి సంక్షేమం అధ్యక్షులు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నియోజకవర్గ స్థాయి నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. మడకశిర నియోజకవర్గం బిసి సంఘం అధ్యక్షులు కెంచు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియామక పత్రాన్ని జాతీయ బిసి సంక్షేమం అధ్యక్షులు కృష్ణయ్య చేతులు మీదుగా అందుకున్నారు.

## పిఏబిఆర్ త్రాగునీటిని ప్రజలకు సక్రమంగా అందించండి



పీఏబిఆర్ సిబ్బందితో మాట్లాడుతున్న దృశ్యం

అమరాపురం మార్చి 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని టి ఏ బి ఆర్ వాటర్ సంపు వద్ద పిఏబిఆర్ సిబ్బందితో అమరా పురం సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి లు ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షుడు మరియు జడ్పిటిసి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున మీకు అందవలసిన వేతనాలను అందించటానికి ప్రభుత్వంతో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పిఎబిఆర్ త్రాగునీటిని సక్రమంగా అందించి ప్రజలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అయితే తమకు వేతనాలు సక్రమంగా రావడం లేదని పెండింగ్ బిల్లులు ఇప్పించేందుకు కృషి చేయాలని పి ఏ బి ఆర్ సిబ్బంది వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పి ఏ బి ఆర్ సూపర్వైజర్ నాగరాజు, సిబ్బంది ప్రభాకర్, సిద్దేశ్వర, తిమ్మరాయప్ప, తిప్పే స్వామి, చంద్రశేఖర్, మహేష్, తిరుమల రాయ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. నేటి నుండి ప్రజలకు పిఏబిఆర్ త్రాగునీరును సక్రమంగా అందజేసేందుకు కృషి చేయాలని వారు కోరారు. శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి ద్వారా ప్రజలకు ఉపశమనం లభిస్తుందని వారు కోరారు.

## ఐటీ సెల్ విభాగ రాష్ట్ర కన్వీనర్‌గా మోడే గణేష్ నాయక్

నల్లచెరువు మార్చి:4 ప్రభాత వార్త



భారతీయ జనతా పార్టీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్టి బడుగు బలహీన వర్గాల్లో నాయకత్వ పటిమను పెంపొందిస్తూ ఎస్టి మోర్చాను భలోపేతం చేస్తుందని అందులో భాగంగా నల్లచెరువు మండల పరిధిలోని బా లే పల్లి తండాకు చెందిన. ఎస్టి మొ ర్చ ఐటి కన్వీనర్ గా మూడే గణేష్ నాయక్ కు బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బుధవారం పదవి కల్పించారని ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివి ఎన్ మాధవ్, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, అలాగే ఈ బాధ్యతను సహకరించిన. నేషనల్ కౌన్సిలర్ నెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎం ఎస్ పార్థసారథి. జిల్లా అధ్యక్షులు. జి ఎం శేఖర్ స్వామి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరి నాయక్, రొద్దం. ఉత్తమ్ రెడ్డి, సుదర్శన్, డిఎల్ అంజి. వీరికి ధన్యవాదాలు తెలుపుతూ నామీద నమ్మకంతో.ఈబాధ్యతను అప్పగించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయబోనని శిరసా వహిస్తానని నాకు సహకరించిన వారందరికీ పేరుపేరునా వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## టీడీపీ నాయకుడు సానే నాగభూషణ రెడ్డి మృతి

నల్లచెరువు మార్చి 4 ప్రభాత వార్త

మండల పరిధిలోని ఉబిచర్ల పంచాయతీ నడింపల్లి గ్రామానికి చెందిన తనకల్లు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, టీడీపీ నాయకుడు సానే నాగభూషణ రెడ్డి (48) మంగళవారం కన్నుమూశారు. కొంతకాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి చెందిన తెలిసిన వెంటనే మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీకి, ప్రాంతీయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. సానే నాగభూషణ రెడ్డి మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు, మాజీ ఎంపీపీ మాబు సాబ్, బేకరీ నాగరాజు, శివారెడ్డి, అశ్వత్ నాయుడు, అంజనప్ప, లక్ష్మీ నారాయణ, నాగభూషణ నాయుడు, పలురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద

- రైతులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త



రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి సన్మానించిన ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను బుధవారం ఉరవకొండ పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద కలిసారు. రాజధాని వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన మంత్రి పయ్యావుల కేశవ్‌కు షాలువాకప్పి సన్మానించి ఉరవకొండ ప్రాంత రైతులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకుగాను కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రతి ఒక్క రైతుకు లబ్ది చేకూరేలా చూడాలని మంత్రి పయ్యావుల కేశవ్ ప్యారం కేశవానందకు సూచించారు.

## గ్రహణానంతరం తెరుచుకున్న లక్ష్మినరసింహస్వామి ఆలయం

-శ్రీవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహణ

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త



మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయం చంద్ర గ్రహణానంతరం బుధవారం ఉదయం తెరుచుకుంది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాల అనంతరం లక్ష్మినరసింహస్వామి మూలవిరాట్‌కు అర్చకులు అభిషేకాలు, పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శన సౌకర్యాన్ని పునరుద్ధరించారు. కాగా చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం ఆలయాన్ని మూసివేసిన విషయం తెలిసిందే.

## టీడీపీ సీనియర్ నేతకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

- కుటుంబ సభ్యుల పరామర్శించిన ఆర్.జితేంద్రగౌడ్



ఈడిగ గోపాల్ (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త

గత నెల 22న అనారోగ్యంతో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడిగ గోపాల్ వైకుంఠ సమారాధన కార్యక్రమం బుధవారం ఉరవకొండ పట్టణంలో జరుగగా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ హాజరయ్యారు. ఈడిగ గోపాల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉంటూ విలువైన సేవలందించిన ఈడిగ గోపాల్ మరణం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఈడిగ ప్రసాద్, ఈడిగ జగదీష్ తదితరులతో కాసేపు మాట్లాడారు.

## లక్ష్మివెంకటేశ్వరస్వామి, పంచముఖ ఆంజినేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

-చంద్ర గ్రహణం అనంతరం మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు



లక్ష్మివెంకటేశ్వరస్వామికి,పంచముఖ ఆంజినేయస్వామికు ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యాలు

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ లోగల లక్ష్మివెంకటేశ్వరస్వామి, పంచముఖ ఆంజినేయస్వామి ఆలయాల్లో బుధవారం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం ఆలయాలను మూసివేసిన విషయం తెలిసిందే. గ్రహణానంతరం బుధవారం ఉదయం ఆలయాలను తెరిచి అర్చకులు సాయిక్రిష్ణ ఆధ్వర్యంలో సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాల అనంతరం లక్ష్మివెంకటేశ్వరస్వామి, పంచముఖ ఆంజినేయస్వామి వార్ల మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామివార్లను దర్శించుకునే అవకాశం కల్పించారు.

## దొంగతనం....తీసింది ప్రాణం...!

తప్పించుకునే క్రమంలో పారిపోతూ గాయాలపాలై దొంగ మృతి...!

ధర్మవరం,మార్చి4, ప్రభాతావార్త

దొంగతనానికి వచ్చిన వ్యక్తిని ప్రజలు తరమడంతో పారిపోతూ రైల్వే స్తంభానికి తగిలి దొంగ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన దొంగను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడని టూటౌన్ సీఐ రెడ్డెప్ప తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు... కర్ణాటక రాష్ట్రం బళ్లారి సమీపంలోని హుస్పేటకు చెందిన నారాయణస్వామి(35)తోపాటు మరో ముగ్గురు దొంగలు కలిసి పట్టణంలోని కేతిరెడ్డికాలనీలో మంగళవారం అర్ధరాత్రి దొంగతనానికి వచ్చారు. ఓ ఇంటిలో దొంగతనం చేస్తుండగా కుటుంబ సభ్యులు గమనించి గట్టిగా కేకలు వేశారు. దీంతో కాలనీలోని ప్రజలంతా గుమికూడటంతో దొంగలు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా కాలనీవాసులు వారిని వెంబడించారు. ముగ్గురు దొంగలు చీకటిలో పారిపోయారు. మరో దొంగ నారాయణస్వామి కేతిరెడ్డికాలనీకి సమీపంలో నూతనంగా వేసిన రైల్వే ట్రాక్ కు అడ్డుగా ఏర్పాటు చేసిన ఇనుప స్తంభాల మధ్యలో దూరేందుకు ప్రయత్నించి ఇరుక్కుపోయి తీవ్రగాయాలపాలయ్యాడు. కాలనీవాసులు దొంగను పట్టుకుని చెట్టుకు కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు. టూ టౌన్ సీఐ బుధవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో సిబ్బందితో వెళ్లి దొంగను విడిపించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దొంగ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున 5గంటలకు మృతిచెందినట్లు సీఐ తెలిపారు. పారిపోయిన ముగ్గురు దొంగలు బళ్లారి పట్టణానికి చెందిన వారని గుర్తించామన్నారు. మృతునికి భార్య ఉందని ఆమెకు దూరంగా ఉంటున్నాడని తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించామని పారిపోయిన దొంగల కోసం గాలిస్తున్నామని తెలిపారు.

## ఈ నెల 6న వాహనాల వేలం

కదిరి, మార్చి 4 ప్రభాతవార్త

ఈ నెల 6వ తేది శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక ప్రొబిషన్, ఎక్సైజ్ స్టేషన్లఓ వివిధ కేసుల్లో (నేరాల్లో) జప్తు చేయబడిన వాహనాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లుఎక్సైజ్ సిఐ వీరా రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కదిరి ఎక్సైజ్ స్టేషన్‌లో షిఫ్ట్ డిజర్ కార్‌కు వేలం పాట నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల వారు రూ.5వేలు డిపాజిట్‌చెల్లించి ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో పాల్గొనాలన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు నకల్లతో హాజరు కావాలని సిఐ కోరారు.

## బాలికలు ఆత్మరక్షణ విద్యలో శిక్షణ పొందాలి

-కేజీబీవీ విద్యార్థినులకు సూచించిన ఎస్ఐ పి.జనార్ధననాయుడు



బాలికలకు సూచనలిస్తున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త

బాలికలు ఆత్మరక్షణ విద్య అభ్యసించడం ఎంతో అవసరమని ఉరవకొండ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.జనార్ధననాయుడు అన్నారు. మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం విద్యార్థినులకు ప్రిన్సిపాల్ ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఆత్మరక్షణ శిక్షణా శిబిరంలో కరాటే మాస్టర్ రాజ్‌కుమార్‌చే



హాజరైన బాలికలు

శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.జనార్ధననాయుడు మాట్లాడుతూ బాలికలు తమను తాము రక్షించుకోవడానికి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి ఆత్మరక్షణ విద్యలు దోహదపడుతాయన్నారు. ఇందులో కరాటే, కుంగ్ఫూ లాంటి విద్యలపై అవగాహన కలిగి ఉంటే ఎప్పుడైనా ప్రమాదకర పరిస్థితుల్లో ఆత్మస్థైర్యంతో ముందుకు అడుగు వేయగలుగుతారన్నారు. నేటి ఆధునిక సమాజంలో ఆడవాళ్లు మగవాళ్ల కంటే అన్ని రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొంటున్నారని మహిళా సాధికారతతోనే సమాజం, దేశం ముందుకు వెళుతుందని పేర్కొన్నారు.

## అధినేత ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను తెలియజేసి సభ్యత్వ నమోదు చేపట్టండి

-జేఎస్‌పీ నేత, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ డా॥హరిప్రసాద్ -ఉరవకొండలో జేఎస్‌పీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరు



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ డా॥హరిప్రసాద్

ఉరవకొండ, మార్చి 4 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినే త, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను తెలియ జేసి సభ్యత్వ నమోదు చేపట్టాలని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మెన్ డా॥హరిప్రసాద్ అన్నారు. పట్టణంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో బుధవారం ఉరవకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వనమోదు కార్యక్రమం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ అధ్వర్యంలోజరుగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా డా॥హరిప్రసాద్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లి నిర్దేశించిన లక్ష్యానికి చేరుకోవాలన్నారు. జిల్లాలోనే ఉరవకొండ నియోజకవర్గం సభ్యత్వ నమోదులో మొదటిస్థానంలో ఉండాలన్నారు. నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 5 మండలాల్లో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ మండలాలబాధ్యులతో కలిసివియజవంతం చేస్తామన్నారు. అనంతరం పట్టణంలోని క్లాక్‌టవర్‌కూడలిలో సభ్యత్వనమోదు నిర్వహించి పలువురికి సభ్యత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కాయగూరల లక్ష్మిపతి, కాసెట్టి సంజీవరాయుడు, గ్రంధి దివాకర్, ఉరవకొండ, కూడేరు, బెలుగుప్ప, విడపనకల్లు మండలాల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్, నగేష్, సుధీర్, గోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు 150 రోజులు పనిదినాలు కల్పించాలి ఎపిడి జ్యోతి



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ మార్చి 4 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో కూలీలకు 150 రోజుల పని దినాలను కల్పించాలని ఎపిడి జ్యోతి ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎపిడి జ్యోతి, ఎంపిడిఓ కేశవరెడ్డి ఎపిఓ జగదీష్ లు ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడిబండ మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో మండలంలోని ఉపాధి హామీ పథకం కూలీలకు 50 రోజులు అదనపు పనిదినాలను కల్పించిందని కావున జాబ్ కార్డులు కలిగిన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేలా అవగాహన కల్పించి పనులను కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు లోకేష్, సందీప్,తిరుమలగౌడ్, పవిత్ర,సతీష్,లావణ్య ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పావగడ మున్సిపాలిటీలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

పావగడ, మార్చి 3 ప్రభాతవార్త

పావగడ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు నుంచి ఐదవ వార్డ్ వరకు వివిధ అభివృద్ధి పనులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే, తుముల్ అధ్యక్షులు, డిసిసి బ్యాంక్‌డైరెక్టర్ హెచ్.వివెంకటేష్ భూమిపూజ నిర్వహించారు. ముఖ్యమంత్రి ప్రత్యేకనిధినుంచి రూ.17కోట్ల50లక్షలు పావగడ పట్టణాభివృద్ధికి మంజూరు చేశారని అందులో కోటి 53 లక్షలతో ఒకటవ వార్డు నుంచి ఐదవ వార్డులలో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు, తారు రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. 65లక్షలనిధులతో ఆయుష్మాన్ ఆరోగ్యకేందంను రొప్పగ్రామంలో నిర్మిస్తున్నట్లుతెలిపారు. మిగతా వార్డులలో కూడా అభివృద్ధి పనులను చేపడతామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ అధ్యక్షులు సుధేష్ బాబు, రాజేష్, శంకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ టెంకాయల రవి, వేలు రాజ్, వెంకటరమణప్ప, ప్రమోద్, విశ్వనాథ్, షాబాబు, తాలూకా పంచాయతీ ఈవో మధుసూదన్, మున్సిపల్ చీఫ్ ఆఫీసర్ జాఫర్ షరీఫ్, క్రెడిల్ ఇంజనీర్ మహదేవప్ప తదితరులు ఉన్నారు.

